

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 20 ఆగస్టు 2025

పేజీలు 12





## ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సహకారంతో

# చెరువులో హోటల్!..

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో ప్రభుత్వం ఏది ఉంటే మాకేమి మేము భూ భకాసురులం. భూ భకాసురులు అంటే ప్రభుత్వ భూములు దోచుకోవడమే కాదు. పదిమందికి ఉపయోగపడే చెరువువే దోచుకోవడం మన లెక్క. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే తాలూక అని పని మొదలు పెట్టారు. పూర్తి అవ్వగానే ప్రభుత్వం మారింది, ఎమ్మెల్యే మారారు. ఇంకేముంది ప్రస్తుత ఎమ్మెల్యే మా సామాజిక వర్గం అని చెప్పుకుంటూ చెరువులో హెూటల్ కట్టేశారు. వీరికి అవినీతి అధికారులు తోడయ్యారు ఇంకేముంది వెంటనే వెంటనే చెరువు కబ్జా చేసి ఐదు నక్షత్రాలు తరహాలో కాకపోయినా రెండు నక్షత్రాలు తరహాలో హెూటల్ కట్టి ఎంచక్కా వ్యాపారం చేస్తూ మనల్ని ఎవడ్రా ఆపేది అన్న తీరులో సాగిస్తున్న ఘంటన ఎక్కడ అనేగా అందరీ సందేహం.

వివరాల్లోకెళ్తే.. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ పరిపాలన సాగించే కార్యాలయానికి కూత వేట దూరంలో యంత్రాంగా అధికారులు నిత్యం పరిపాలన సాగించే కార్యాలయానికి సమీపాన, తిరుపతి నాయుడుపేట 71 జాతీయ రహదారి అనుకోని ఉన్న తూకివాకం పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువు గట్టును చెరబట్టి హెూటల్ నిర్మించిన భూ బకాసురులు. వాస్తవంగా చెరువు చుట్టుపక్కల సరిహద్దు ప్రాంతం అంతా బఫర్ జోన్ వంటి ఆంక్షలు ఉన్నప్పటికీ , దీనికి తోడు సుప్రీంకోర్టు న్యాయస్థానం తీర్పు ఉన్న నేపథ్యంలో న్యాయస్థానాలు తీర్పును కూడా లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారంటే ఎకరం ఏ స్థాయిలో వ్యవస్థల్ని అధికారులని ప్రభుత్వాన్ని తప్పుదో పట్టిస్తున్నారు గ్రహించాలి. ముఖ్యంగా ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక పంచాయతీలో ఉన్న కొందరు తెలుగు తమ్ముళ్లు, మరియు అప్పటి వైకాపా నాయకులు సహకారంతో అక్రమ నిర్మాణంతో చేపట్టారూ అంటూ విమర్శలు.

2 లో..

- కలెక్టర్ కార్యాలయానికి కూత వేటలో చెరువు కబ్జా
- కబ్జా చేసిన స్థలంలో హోటల్ నిర్మించి దర్జాగా వ్యాపారం
- చెరువును కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు తాయిలాలకు తలొగ్గినారట.
- చెరువు కాపాడాల్సింది పోయి ఇరు శాఖ అధికారులు ఒకరిపై ఒకరు నిందలు.



# కాలువపై దర్జాగా అక్రమ నిర్మాణం..

- పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..?
- కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగిస్తారా..! సహకరిస్తారా..?

4 లో..



# గుంతల రోడ్డు.. ఆదమరిస్తే అంతే సంగతులు

4 లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెంగళూరు నుండి కుప్పం ప్రయాణించే రోడ్డు మార్గం గుంతలమయం



# మా కడుపులు కొట్టడం న్యాయమేనా..?

- పరిపాలనా భవనం ఎదుట తొలగించిన అకడమిక్ కన్సల్టెంట్ల నిరసన
- ఈసీ మెంబర్లును మభ్యపెట్టి తొలగించారంటూ ఆగ్రహం
- తొలగించిన అధ్యాపకులకు మద్దత్తు పలికిన విద్యార్థి సంఘాలు
- వీసీకి వినతి పత్రం అందజేత...న్యాయపోరాటం చేస్తామంటూ హెచ్చరిక

2 లో..



# బాబి సేవలు భేష్

విధినిర్వహణలో నో కాంప్రమైజ్

మంత్రి, ఎస్పీ, కలెక్టర్, డిఎస్పి, చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అవార్డు

5 లో..

### ఇరిగేషన్ , రెవెన్యూ అధికారుల సహకారంతో

# చెరువులో హోటల్

**రెవిన్యూ అధికారులు తీరు..**

చెరువులు కాలువలు పర్యవేక్షించాల్సింది ప్రాథమికంగా ఇరిగేషన్ శాఖ అధికారులు. ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ శాఖకు సమాచారం అందించి సహకారంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణం అయితే నోటీస్లు ఇచ్చి కాపాడే బాధ్యత రెవెన్యూ శాఖకు ఉందని అంటున్నారు. ఏదేమైనాప్పటికీ పూర్తిస్థాయిలో ఇరిగేషన్ శాఖ సహకారంతోనే చెరువులో కాలువలు కబ్జాలకు గురికాకుండా అడ్డుకట్ట వేస్తామంటున్నారు.

**ఇరిగేషన్ శాఖ అండదండలు...**

పదిమందికి ఉపయోగపడే తాగునీటి సాగునీటి అవసరాల నిమిత్తం ఉన్న చెరువులను కబ్జాలకు గురికాకుండా వ్యవహరించాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ.ఈ , డి.ఈ.ఈ స్థాయి అధికారులు చెరువు అక్రమ కు గురి కాకుండా పరివేక్షించాల్సింది పోయి తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూన్నరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ స్థాయిలో మీనమేషాలు లెక్కించడంలో అంతర్వేమేమిటిని అందరూ ఆ హెూటల్ నిర్మించిన అక్రమార్కుని ప్రశ్నించగా ఇరిగేషన్ శాఖ అధికారులు మా చేతిలో ఉన్నారు గతంలో ఇప్పటికి మూడుసార్లు నోటీసులు ఇచ్చారు, వెళ్లారు అయితే ఏంటి మేం చేయాల్సింది చేసాము అంటూ సమాధానం వినిపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రశ్నించిన కొందరు భారీ స్థాయిలో ముడుపులు పుచ్చుకుని చూసి చూడనట్టు వివరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**తాసిల్దార్ వివరణ..**

ఈ అక్రమ నిర్మాణం పై రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ని వివరణ కోరగా చెరువులో నిర్మించిన హెూటల్ అక్రమ నిర్మాణం నా దృష్టికి రాలేదు ఇది రెవెన్యూ శాఖకు సంబంధించినది మాత్రమే కాదు ఇరిగేషన్ శాఖ నుండి పూర్తి స్థాయిలో సహకారం కూడా కావాలి వారినుండి రాతపూర్వకంగా సహకారం తీసుకొని చెరువుల నిర్మించిన అక్రమ హెూటల్ నిర్మాణాన్ని పరిశీలించి తప్పకుండా చర్యలు చేపడతామని తెలిపారు.



# మా కడుపులు కొట్టడం న్యాయమేనా..?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూలో తొలగించిన తాత్కాలిక అధ్యాపకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట బైటాయించిన అధ్యాపకులు వర్సిటీ అధికారుల తీరును ఎండగడుతూ అన్యాయంగా రోడ్డు పడేసి మా కడుపు కొట్టడం న్యాయమా అంటూ గుండెలవిసేలా నినదించారు. అధ్యాపకులు నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పలు విద్యార్థి సంఘాల నాయకులు హాజరై మద్దత్తు పలికారు. ఈ సందర్భంగా తొలగించి అధ్యాపకులు మాట్లాడుతూ అన్ని అర్హతులు ఉన్నా కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా వర్సిటీ అధికారులు మీరు ఫలానా వర్గం అంటూ ముద్ర వేసి సుమారు 43 మంది అకడమిక్ కన్సల్టెంట్లను తొలగించి రోడ్డున పడేశారని ఆవేధన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా వర్సిటీకి సేవ చేసిన అధ్యాపకుల పొట్టకొట్టడం ధర్మమేనా అంటూ నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలతో వర్సిటీని భ్రష్టుపట్టించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.



**పాలకమండలిని మభ్య పెట్టి....**

సున్నితమైన అంశాలపై పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాల్సిన వర్సిటీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టాను సారం వ్యవహరించడం దారుణమన్నారు. పాలకమండలికి అకడమిక్ కన్సల్టెంట్ల తొలగింపుపై పూర్తి సమాచారం ఇవ్వకుండా చర్చించకుండా ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఓ పాలకమండలి సభ్యురాలు తనకు అవగాహన లేకపోవడంతో ఆమోదం తెలిపానని బహిరంగంగా వీసీకి లేఖ రాశారంటే అధికారుల తీరు ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం వీసీ అప్పారావును కలసి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎంను కలిసి న్యాయపోరాటానికి సిద్ధంగా వున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్లూరి కిషోర్కుమార్రెడ్డి, సభ్యులు, వైఎస్సార్సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి, వినోద్, ఉపాధ్యాక్షులు అశోక్, బీడీవీఎస్ నాయకులు యుగంధర్, సుకుమార్, విద్యార్థి సంఘాల నాయకులు ముని హేమంత్, భరత్, తాత్కాలిక అధ్యాపకులు పాల్గొన్నారు.

**అధ్యాపకులకు న్యాయం చేయాలి**



**డాక్టర్ కల్లూరి కిషోర్ కుమార్ రెడ్డి**
**ఎస్వీయూ అకాడమిక్ అధ్యాపకుల అధ్యక్షులు**

అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరుపై సమీక్ష పేరుతో ఇంటర్వ్యూల రూపంలో అగ్ని పరీక్ష చేపట్టి ఉద్దేశపూర్వకంగానే తమను తొలగించారని, ప్రభుత్వం వెంటనే కల్పించుకుని అధ్యాపకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో 19800 ఉన్న జీతాన్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో అక్కడమిక్ కన్సల్టెంట్లు ప్రెసిడెంట్ గా వ్యవహరించిన కిషోర్ కుమార్ రెడ్డి ఆ సమయంలో 39వేల నుంచి 44 వేల వరకు జీతాలు ఇప్పించిన ఘనత గత ప్రభుత్వానికి దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలోని జనసేన బిజెపి టిడిపి టిడిపికి చెందిన అందరికీ సేవచేసి నేడు వైసిపి ప్రభుత్వంలో అకడమిక్ కన్సల్టెంట్లను టార్గెట్గా పెట్టుకుని తొలగించడం బాధాకరమన్నారు. తొలగించిన వారిలో ఐదు మంది మహిళలు కూడా ఉన్నారన్నారు.

# ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి

**రీ ఓపెన్ కి తావు లేకుండా అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**ఈ నెలాఖరు నుండి వర్షాలు కురవనున్న నేపథ్యంలో**
**సంక్షేమ హాస్టళ్ళ ను తరచూ పర్యవేక్షించా**
**సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల అధికారులు తదితరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు లతో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 23న జరుగు స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లో భాగంగా పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాలలో మలేరియా, డెంగ్యూ చికన్ గున్యా,వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ వారు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, జిల్లా పంచాయతి అధికారిని సుశీల దేవి, డీఆర్డిఏపిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఫొటోగ్రాఫర్ల ర్యాలీ

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేటలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ మందిరం వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఆ తర్వాత బజారు వీధి మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఫొటోగ్రఫీ ప్రాముఖ్యతను వివరించారు. ఆ రంగానికి చెందిన ప్రముఖులను స్మరించుకున్నారు. నాయుడుపేట పట్టణంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం, ఫొటోగ్రఫీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఈ రంగానికి చెందిన ప్రముఖులను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ మందిరం నుండి ప్రారంభమై, ప్రధాన వీధులైన బజారు వీధి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఫొటోగ్రఫీకి సంబంధించిన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ కళ యొక్క ప్రాముఖ్యతను, దాని చరిత్రను, అభివృద్ధిని వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించి అనంతరం డి ఎస్ ఆర్ కళ్యాణమండపం నందు సీనియర్ ఫొటోగ్రాఫర్లకు ఘన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఫొటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కె. ధర్మయ్య , సిహెచ్ శివకుమార్, సిహెచ్ రవికుమార్, బందిలి వెంకటేశ్వర్లు, ఖలీల్ భాషా, సుధా, కిషోర్, మధు, సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## నేడే రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

**- శ్రీకాళహస్తి ఆర్డిఓ ఏం భాను ప్రకాశ్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను అమరావతి నుంచి వర్చువల్ గా ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు అని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం భవన్ ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లాలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను రేణిగుంట విమానాశ్రయం సమీపంలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ లో వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా పరిశ్రమలు యాజమాన్యాలు, తదితరులు పాల్గొననున్నారు.



## శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవుట్ పోస్ట్ ఏర్పాటు

**- సిఐ నాగార్జున రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు భద్రత, వైద్య సిబ్బంది యొక్క విజ్ఞప్తి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్‌లో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగింది అని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## తహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ



**యాదమరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.మంగళవారం ఆయన తహశీల్దార్ పార్థసారథి,మండల ఏఓ,సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా మండలంలోని కొందరు రైతులకు నగదు జమ కాలేదన్నారు.దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి సాంకేతిక సమస్యల పరిష్కరించి అర్హులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మండలంలో జరుగుతున్న రేసర్వే పై ఆరా తీశారు.రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఓ దీప, వీర్వోలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి గ్రామపంచాయతీ తమ్మినాయని పల్లి అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి(వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్) మురలీధర్ తనిఖీ చేశారు. అంగన్వాడి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్, మండల వ్యవసాయ అధికారి హేమలత, పంచాయతీ కార్యదర్శి ఎస్.రిజ్వాన, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాల్లో రౌడీ షీటర్లపై నిఘా

**- సిఐ శేఖర్‌బాబు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సంధర్భంగా నిర్వాహకులు సహకారాన్ని అందించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని 1వ పట్టణ సిఐ శేఖర్‌బాబు కోరారు. మంగళవారం గూడూరు ఒకటవ పట్టణ స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవం సందర్భంగా రౌడీషీటర్లకు కైన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ల కారణంగా ఉత్సవాల్లో వివాదాలు, ఘర్షణలకు ఆస్కారం ఇస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వేడుకలకు దూరంగా ఉండాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినాయక చవితి పండుగలో పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. ఈ కౌన్సిలింగ్‌లో ఎస్ఐ తిరుపతయ్య రౌడీషీటర్లు పాల్గొన్నారు.

## వాకాడు పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో ఉన్న పోలీస్ స్టేషన్ ను మంగళవారం గూడూరు డి.ఎస్.పి గీత కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసు వివరాలను ఎస్సై నాగబాబును అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడకుండా, ప్రజలు లకు మెరుగైన పోలీస్ సేవలను అందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్‌ను అభివృద్ధి పరచాలి, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. డీఎస్పీ వెంట సిఐ హుస్సేన్ బాబు, ఎస్సై నాగబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గంగనపాలెం గ్రామంలో రీ సర్వే ప్రాజెక్ట్



**వాకాడు, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వేలో ప్రాజెక్టులో భాగంగా తిరుపతి జిల్లాలో ఫస్ట్ ఫేస్ నుంచి వాకాడు మండలం గంగనపాలెం గ్రామంలో మంగళవారం గ్రామసభ ముఖ్య ఉద్దేశం రీ సర్వే పూర్తయి నందున జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం డిఎల్ఆర్ కంప్యూటర్ నందన ఆర్ ఓ ఆర్ ఫైనల్ పబ్లికేషన్ గ్రామస్తులకు చదివినపిచ్చి ఏదైనా అభ్యంతరం ఉంటే 15 రోజుల లోపల అభ్యంతరం కార్యాలయం తెలియజేయవలసిందిగా రైతులను కోరారు. పబ్లికేషన్ లిస్టును గ్రామ సచివాలయం నందు పబ్లికేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రఫీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల,వి ఆర్ ఓ, రైతులు పాల్గొన్నారు .

## ప్రజలందరూ సమాచార హక్కు చట్టంను ఉపయోగించుకోవాలి

**-రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా.చావలి సునీల్**





**కుప్పం, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోని సమాచార హక్కు చట్టం ప్రజలందరూ సమాచార హక్కు చట్టంను ఉపయోగించుకోవాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా.చావలి సునీల్ సూచించారు.రాష్ట్ర సమాచార హక్కు చట్టము కమిషనర్, విజయవాడ డా.చావలి సునీల్ ఆదేశాల మేరకు అన్ని సచివాలయ పౌర సమాచార అధికారులైన అడ్మిన్ సెక్రెటరీ కుప్పం పురపాలక సంఘము వారిని సమాచార హక్కు చట్టము గురించి అన్నీ సచివాలయముల నందు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించుటకు వారిని మంగళవారం కుప్పం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ నందు శిక్షణా కార్యక్రమము నిర్వహించడమైనది. ఆగస్టు 21 నుండి 23 వరకు అన్నీ సచివాలయముల నందు ఆ సచివాలయము వారీగా సమాచార హక్కు చట్టము పై ప్రజలకు పూర్తిగా అవగాహన సదస్సు నిర్వహించబడునున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ పై తేదిలందు నిర్వహించబోయే అవగాహన సదస్సుకు విచ్చేసి సదరు చట్టము గురించి పూర్తిగా తెలుసుకుని ఉపయోగించుకోవలసినదిగా వారు కోరారు.

## ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే పాశిం

**- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం ఉదయం గడియాం స్తంభం వద్ద నాయీ బ్రాహ్మణులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు చెప్పిన విధంగా చేసినట్లు తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. దేవాలయ కమిట్లో సభ్యులుగా ఒకరిని నియమిస్తూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. దేవాలయాలలో పనిచేసే వాయిద్య కళాకారులకు 15000 నుండి 25000 అందించేలా నిర్ణయం తీసుకుందన్నారు. ఇచ్చిన హామీలు చెప్పిన ప్రకారం చేశారు కాబట్టే ఈ రోజు వీరంతా ర్యాలీ చేసి, మా నాయకుని చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారు. గత ప్రభుత్వం లాగా మోసపు మాటలు చెప్పే ప్రభుత్వం కాదని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతూనే రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, వెంకటేశ్వర్లురాజు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు గురుమూర్తి, రాజ, వెంకటేశ్వర్లు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమల నివారణకు సమిష్టిగా కృషి చేద్దాం

**- జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దోమల నివారణకు వైద్యారోగ్య సిబ్బందితోపాటు ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం గోడ పత్రికను చిత్తూరు జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ నేడు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం అని దోమల నివారణకు ప్రజల భాగస్వామ్యంతో ముందస్తు జాగ్రత్తలు అత్యవసరమని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తప్పక పాటించినట్లయితే లార్వాల నాశనంతో, దోమల పెరుగుదలను నివారించవచ్చని, తద్వారా మలేరియా, డెంగు, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి ,ఫైలేరియా వంటి వ్యాధులకు అవకాశం లేకుండా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పిహెచ్సి డాక్టర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీసిటీని సందర్శించిన 'కొరియా రిపబ్లిక్' కాన్సుల్ జనరల్

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** చెన్నైలోని కొరియా రిపబ్లిక్ కాన్సుల్ జనరల్ చాంగ్ న్యూన్ కిమ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. కొరియా ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ (కోట్రా) అధికారులు, కొరియన్ వ్యాపార ప్రతినిధుల బృందంతో కలిసి విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు. ఎలక్ట్రానిక్స్‌ను ఉదహరిస్తూ, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక సరఫరా గొలుసు, పర్యావరణ వ్యవస్థను హైలైట్ చేశారు. ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్న ప్రతినిధి బృందం, వివిధ ప్రశ్నల ద్వారా శ్రీసిటీలోని పలు పారిశ్రామిక జోన్లు, సామాజిక మౌళిక సదుపాయాలు, హరిత కార్యక్రమాలు తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. కాన్సుల్ జనరల్ పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కొరియా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. 31 దేశాలకు చెందిన 240ం కంపెనీలకు నిలయంగా అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ మారిందన్న ఆయన, ఈ పయనంలో కొరియా కీలక పాత్రను ప్రస్తావించారు. ఆ దేశానికి చెందిన ఎల్జీ, సోలెం, హుండై ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ పాలీమర్స్ వంటి ప్రఖ్యాత సంస్థలు విజయవంతంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. భారత్-కొరియా వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో శ్రీసిటీ కీలక పాత్రను ఈ సందర్శన రుజువు చేస్తుంది.

## జీవన నైపుణ్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి తమ జీవితంలో జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ఆకాంకించారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ లోని మహిళా అధ్యయన కేంద్రం అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.హైమావతి ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహి ళా జూనియర్ కళాశాల ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు "జీవన నైపుణ్యాలతోనే వ్యక్తిత్వ వికాసం"అనే అంశంపై మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని మా ట్లాడారు. ప్రతి వ్యక్తి తన వ్యక్తిగత సామాజిక జీవితంలో విజయ వంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలను సామర్థ్యాలను పెంచుకో వడంవల్ల, మన లక్ష్యాలను, ఆంక్షలు చేరుకోవడానికి ఎంతో సహాయ పడుతుందన్నారు. డాక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ నిత్య జీవితం లో ఎదురయ్యే అనేక సవాళ్లను, సమస్యలను అధిగమించడానికి జీవన నైపుణ్యాలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. అనంతరం విద్యార్థులచే యాక్టివిటీస్ చేయించి, మోటివేషనల్ వీడియోస్ చూపిస్తూ, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ డాక్టర్ ఎం ఇంద్రాణి, వి.ప్రీతి, డాక్టర్.జయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు వ్యక్తికి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఈడిగ పల్లి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే రామసముద్రం మండలం బల్లసముద్రం గ్రామానికి చెందిన గంగులప్ప కుమారుడు గోపి(24) మదనపల్లి నుండి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఈడిగపల్లి సమీపంలో మదనపల్లి వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి స్థానికుల గమనించి పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కాలువపై దర్జాగా అక్రమ నిర్మాణం.. పట్టించుకోని అధికారులు

**అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..?**

**కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగిస్తారా..! సహకరిస్తారా..?**



**కుప్పం, మేజర్‌న్యూస్:** "ఆక్రమణకు గురవుతున్న రాజు కాలువ.. పట్టించుకోని అధికారులు" అన్న శీర్షిక శనివారం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైంది. ఆ అక్రమ నిర్మాణం వైపు ఇంతవరకు సంబంధిత అధికారులు ఎవరూ కన్నెత్తి కూడా చూడకపోవడం బాధాకరం. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న దినపత్రికలు సమాజంలో జరిగే లోటుపాట్లపై, ముఖ్యంగా అక్రమాలపై వార్తలు ప్రచురించినా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంపై జనంలో పలు విమర్శలకు దారి తీస్తుంది. రీయల్ ఎస్టేటర్లు తమ సంపాదన కోసం కాలువలు సైతం కబ్జా చేసి నిర్మాణాలు సాగిస్తున్నా, అక్రమార్కులు విచ్చలవిడిగా అనధికారిక లేఅవుట్లు వేయడంతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాలను, కాలువలను సైతం ఆక్రమించుకొని అక్రమార్జనకు పాల్పడి, ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న అధికారులు మిన్నకుండడంపై అక్రమార్కుల ఆగడాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సొంతింటి కలలుకనే సామాన్యులు తమ సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపడితే అనుమతులు లేవంటూ నిర్మాణాన్ని అడ్డుకునే అధికారులు, అక్రమార్జనకు అణువుగా ప్రభుత్వ స్థలాలలో, చెరువు మొరవలపై అక్రమార్కులు చేపడుతున్న నిర్మాణాలను అడ్డుకోకపోవడంపై ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తోంది. కుప్పం పురపాలక సంఘం పరిధిలో కాలువపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులకు కానరావడం లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు లేఅవుట్ రోడ్డు ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మరవ కాలువలపై ఏకంగా బ్రిడ్జిలు నిర్మిస్తుంటే ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేది ఎవరంటూ సామాజిక కార్యకర్తల ప్రశ్నకు సమాధానం లేకపోతోంది. బైపాస్ రింగు రోడ్డుకు పక్కన ప్రమీల థియేటర్ పరిధిలో ఉన్న ఒక్క లేఅవుట్‌కు దారి కోసం ఎవరి దగ్గర ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అధికారులకు సవాలు విసురుతూ ఏకంగా కాల్వను కబ్జా చేసి వాటిపై అక్రమ నిర్మాణాలకు అక్రమార్కులు బరితెగించారు. వర్షపు నీరు వచ్చే రాజకాలువను కాలువలపై అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. కొన్ని రోజులుగా చేస్తున్న పనులు ముగింపు దశకు చేరుకుంటున్నా ఇప్పటివరకు రెవెన్యూ, పురపాలక అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అక్రమ లే-అవుట్‌ల పైన జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ స్థలాలు, రాజు కాలువలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలతో మాకేం పని?...**

నిబంధనలతో మాకేం పని.. తోచిన చోట లేఅవుట్ వేస్తాం.. అమ్ముకుంటాం.. సొమ్ము చేసుకుంటాం అన్న రీతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ పొలాలను సైతం వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. అయినా అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం బాధాకరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని అక్రమనిర్మాణాలను అడ్డుకొని, నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పలువురు సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు సూచిస్తున్నారు.



# పీ4 పథకం సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం

**నిరుపేదలు లేని సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**కుప్పానికి సంబంధించి, 250 కుటుంబాలను ఏపీ సీఎం చంద్రబాబు దత్తత తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నిరుపేదలలేని సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, సంకల్ప బలానికి నిదర్శనం అన్నారు. పీ 4 పథకంలో భాగంగా రాష్ట్ర రాజధాని మంగళగిరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన 250 కుటుంబాలను దత్తతతీసుకున్న నేపథ్యంలో ఈ శుభపరిణామంపై ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. సోమవారం హర్ష వ్యక్తం చేశారు. సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు. గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలనే ఆశయంతో తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పీ-4 కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తి అభినందనీయ మన్నారు. విదేశాలలోని తెలుగువారు మాతృభూమి రుణాన్ని తిరిగి చెల్లించడానికి పీ-4 పథకం సబబైనదన్నారు. ఇది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఆనందం వ్యక్తం చేశారు. సరైన నాయకుని పాలనలో రాష్ట్రం ఎలా ముందుకెళ్లాలో, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తన చేతుల ద్వారా చేసి.. నిరూపిస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# ముగిసిన జాతీయ ఆగమసదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి వర్సిటీలో రెండు రోజులు జరిగిన ఆగమసదస్సు మంగళవారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకాడమిక్ డీన్ ఆచార్య రజనీకాంత్ శుక్ల హాజరై ప్రసంగించారు. ఆగమశాస్త్ర అధ్యయనం అవశ్యం కర్తవ్యమని, ఆగమగ్రన్థాల ముద్రణపరిశోధన సదస్సుల నిర్వహణ విశ్వవిద్యాలయాల బాధ్యతని, అందుకు అనుక్షణం విద్యాపీఠం కృషిచేస్తున్నదన్నారు. అతి చిన్నవయస్సులోనే ఆగమగ్రన్థ అధ్యయనం అవశ్యం కర్తవ్యమని అందుకుతగిన సౌకర్యాలు విద్యాపీఠం ఏర్పాటు చేసిందని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలనుండి విచ్చేసిన ప్రతినిధులకు యోగ్యతాపత్రప్రదానం చేశారు. ఈ సమస్యకు చెన్నై నుంచి విచ్చేసిన ఉరగడం లక్ష్మీ నరసింహం,డా. చావలి, పవన్, వంశీశ్రీ, శైలజా, ఉమా మహేశ్వరి ఆయా ఆగమాలపై పత్రసమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆగమ విభాగాధ్యక్షులు ప్రొఫెసర్ వేదాన్తం శ్రీవిష్ణు భట్టా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేవపస్రాదరాజుకు పత్రిష్ఠాత్మక పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి. దేవప్రసాద రాజు ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. రేర్ ఎర్త్ రంగంలో చేసిన పరిశోధనా కృషికి గుర్తింపుగా రేర్ ఎర్త్ అసోసియేషన్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ మేరకు మంగళవారం భువనేశ్వర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సరస్వత్ చేతుల మీదుగా దేవప్రసాద రాజు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. 16 ఏళ్లుగా ఎస్వీయూలో ఎన్నో గొప్ప పరిశోధనలను ప్రొఫెసర్ దేవప్రసాదరాజు చేపట్టారు. 5 జాతీయ, 3 అంతర్జాతీయ సదస్సులు, పరిశోధనా ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో ఆయన రూపొందించిన 125 పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 13 పిహెచ్‌డి డిగ్రీలు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. అమెరికా, థాయిలాండ్ వంటి దేశాలను సందర్శించారు. రేర్ ఎర్త్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎంఎల్‌పీ రెడ్డి, ఎస్వీయూ రిటైర్డు ప్రొఫెసర్ సీకే జయశంకర్, ఎస్వియు సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. పద్మావతిలు అభినందించారు.




# గుంతల రోడ్డు.. ఆదమరిస్తే ప్రాణాలు అంతే సంగతులు

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెంగళూరు నుండి కుప్పం ప్రయాణించే రోడ్డు మార్గం గుంతలమయం**

**చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు కురవడం వల్ల రోడ్డు అడుగడుగునా గుంతలు పడడంతో వెళ్లాలంటే వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. నిత్యం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బెంగళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన వి.కోట మీదగా కుప్పానికి వెళ్లే రహదారి ఇంత అధ్వానంగా ఉందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ రోడ్డు గుంతలు పడడం వలన అనేక ప్రమాదాలు గురికావాల్సి వస్తోంది. అదేవిధంగా బెంగళూరు, చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కర్ణాటక సుందరపాల్య దగ్గర బెంగళూరుకి వెళ్లేందుకు ప్రవేశం ఉండడంతో తమిళనాడు నుండి చెన్నై, వేలూరు, పేర్నంబట్టు, పలమనేరు, బైరెడ్డి పల్లి నుండి బెంగళూరుకు రోజు వేళల్లో వాహనాలు ఈ మార్గంలో వెళుతున్నాయి. వాహనదారులు నానా ఇబ్బందులు పడుకున్నారు. అదేవిధంగా రోడ్డు గుంతల పడిన ప్రాంతంలో వి.కోట ఏఎంసీ మార్కెట్ ఉండడం వలన మార్కెట్ కూరగాయలు తీసుకువచ్చే రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే నరకం అనుభవిస్తున్నారు. కొంచెం అజాగ్రత్తగా ఉంటే చాలు ప్రమాదానికి గురి కావాల్సిందే. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అదేవిధంగా రోడ్డు ప్రక్కన ఉన్న హొటల్లు నుండి వచ్చే నీళ్లు రోడ్డుపై రావడంతో కూడా రోడ్డు గుంతలమయం అవుతోంది. దీంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి గుంతలు పూడ్చాలని వాహనదారులు వి.కోట ప్రజలు కోరుతున్నారు.



# బాబి సేవలు భేష్



**కేసులను చేధించడంలో దిట్ట**

**శాంతిభద్రతల పరిరక్షణలో తమకు తామేసాటి**

**నేర నియంత్రణకు పెద్దపీట**

**ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో ప్రజలతో మమేకం**

**గాంజా, మత్తుపదార్థాలపై ఉక్కుపాదం**

**హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు**

**చోరీ కేసులు, సొమ్ము రికవరీ, కేసుల రాజీలు, జనరల్ కేసుల విచారణలో సీఐ బాబి సేవలు భేష్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఖాకీబట్టలు వేసుకోవాలని యువతలో చాలాకోరిక ఉంటుంది. పోలీస్ జాబ్ సాధించాలంటే, క్రమశిక్షణ, ఓర్పు, సహనం, ఎన్నో కష్ట నష్టాలను అధిగమించి పోలీస్ కొలువు సాధించడం ఓ యజ్ఞం.. ప్రజల మాన – ప్రాణాలను, శాంతిభద్రతలను పర్యవేక్షణ కోసం అంకితభావంతో పని చేయాలి, ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా నియమిత పనిగంటలు, సెలవులు ఉంటాయి. కానీ ఒక పోలీస్‌కు మాత్రం 24 గంటలు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. పోలీస్ కర్తవ్యం కత్తిమీది సామి.. మరెన్నో విషయాలు నేటి దినపత్రిక సూర్యతో నాయుడుపేట అర్బన్ సీఐ **బాబి స్పెషల్ ఇంటర్వ్యూ...!**

నాయుడుపేట అర్బన్ సీఐ బాబి ఎలాంటి కేసునైనా పరిష్కరించడంలో ఆయన స్టైల్ వేరు. గంటల తరబడి సమీక్షలు పెట్టడం రోజుల తరబడి కేసులను పెండింగ్లో పెట్టడం ఆయనకు నచ్చదు. ఏదైనా అటు ఇటు తేలాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు ఇస్తే. ఫిర్యాదుల్లో నిజ నిజాలను పసికట్టడం అందుకు తగిన విధంగా సిబ్బందికి ఆదేశాలు స్పాట్లోనే జారీ చేస్తారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దొంగలు దోచుకెల్లిన సొమ్ము రికవరీ, కేసుల విచారణలు వేగవంతం ఇలా అనునిత్యం శాంతి భద్రతల నియంత్రణ కోసం తన కర్తవ్యంలో రాజీలేని విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతున్నారు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి. నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధితులు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు సీఐ బాబి తన విధి నిర్వహణలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతూ ఒకవైపు నేరాల నియంత్రణ, నమోదు అయిన కేసుల్లో వేగవంతమైన విచారణ చేస్తూ కేసులను చేదించటంతో ఆయన చేసిన సేవలుగాను శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం రోజున దేవదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవల ప్రశంస పత్రాన్ని సీఐ బాబి అందుకున్నారు. అలాగే పట్టణ ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి. ఓ వైపు శాంతిభద్రతల పరిరక్షణకు విశేష కృషిచేస్తూనే మరోవైపు ఫ్రెండ్లీగా ప్రజలకు చేరువై పోలీసు శాఖలో తనదైనముద్ర వేసుకుంటున్నారు ప్రజలకు అండగా నిలుస్తున్నారు నాయుడుపేట అర్బన్ సీఐ సీఐ బాబి. నాయుడుపేట పట్టణంలో ఇటీవల దొంగతనాలు ఎక్కువ అవ్వడం వాటినరికట్టడంలో ఉన్నతాధికారుల సహకారంతో సిబ్బందిని సమన్వయం చేసుకొని రాత్రి పూట గస్తీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు వాటిని చేదిస్తూ ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తున్నారు. వరుస దొంగ తనాల కేసులను ఛేదించి బంగారు ఆభరణాలనువిలువైన బంగారు ఆభరణాలను, నగదును స్వాధీనం చేసుకుని బాధితులకు అండగా నిలుస్తూ అప్ప గించే ప్రయత్నం చేస్తున్నారు. పోలీస్ అనేవాడు ప్రజలకు రక్షకుడుగా సేవ కుడిగా పని చేసినప్పుడే ప్రజలు పోలీసు లపై నమ్మకం కలుగుతుందని ప్రజలు ఎవరికి తలవంచకుండా నేరుగా పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ తమకు జరిగిన అన్యాయా లను నిర్భయంగా చెప్పుకునేందుకు పోలీస్ అనేవాడు సేవకుడిగా మిత్రుడుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజాక్షేత్రంలో అన్యాయాలు అక్రమాలకు ఎలాంటి తావివ్వకూడదని ప్రజలు చైతన్యవంతులు పోలీసులతో పరస్పర సహకారం అంది పుచ్చుకున్నప్పుడే గ్రామాలు, ప్రజలు ఒకరికి స్థలవంచ కుండా నిజాయితీకి నిజాయి తీకి అద్దం పడతారని పోలీస్ ఎక్కడున్నా సేవ చేయాలనే లక్ష్యం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సేవాగుణం కలిగి ఉన్నప్పుడే ప్రజలు ఆ అధికారిని తన మనసుల్లో ఎప్పటికీ గుర్తుండి పోయాలా చూసుకుంటారని ఉద్యోగం ఎంత ముఖ్యమో వృత్తికి న్యాయం చేసినప్పుడే పోలీస్ అనే పదానికి అర్థం ఉంటుందని నేటి దినపత్రిక సూర్య పత్రికతో అభిప్రాయపడ్డారు.

**మహిళల రక్షణకు పెద్దపీట...** నాయుడుపేట అర్బన్ సీఐ బాబి ఎలాంటి కేసునైనా పరిష్కరించడంలో ఆయన స్టైల్ వేరు. గంటల తరబడి సమీక్షలు పెట్టడం రోజుల తరబడి కేసులను పెండింగ్లో పెట్టడం ఆయనకు నచ్చదు. ఏదైనా అటు ఇటు తేలాలి. మహిళలు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు ఇస్తే. ఫిర్యాదుల్లో నిజ నిజాలను పసికట్టడం అందుకు తగిన విధంగా సిబ్బందికి ఆదేశాలు స్పాట్లోనే జారీ చేస్తారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తారు. తప్పుడు సిఫారసులు వినరు. నిజంగా అన్యా యం జరిగిందని ఆయన వద్దకు వస్తే అండగా నిలబడతారు ఎవరినైనా ఎదిరిస్తారు. చూసేం దుకు చాలా సింపుల్‌గా ఉంటారు కానీ తప్పు తప్పుడు పనులు చేసే వారికి మాత్రం నాలుగో సింహమే. నాయుడు పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబిగా విధుల్లో చేరినప్పటి నుంచి మహిళలకు అండగా నిలు స్తున్నారు. మహిళలు, చిన్న పిల్లలపై ఎవరైనా ఈవ్‌టీజింగ్, ఇబ్బంది పెట్టినా సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు నేరతీవ్రతను బట్టి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు.

**బాధితులకు అండగా సీఐ బాబి...** ఆయన సిద్ధాంతం వేరు న్యాయం వైపు ఎలాంటి రాజకీయ నాయకులకు తల వంచకుండా నిజాయితీగా పని చేసే పోలీస్ అధికారులను అరుదుగా చూస్తుంటాం. అలాంటి అధికారి నాయుడు పేట అర్బన్ సీఐ బాబి.

**బాధితులకు న్యాయం చేస్తేచాలు: సీఐ బాబి...** ప్రజారక్షణే పోలీసు ప్రధాన లక్ష్యమని హీరో అవ్వాలని ఏదేదో చేయాలని లేదు. తమకు అన్యాయం జరిగిం దని ఏ బాధితులు నా వద్దకు వచ్చిన న్యాయం అందించేందుకు సిద్ధంగా ఉంటా. అదే నాకిష్టం. అంతేకాని సొసైటీలో పెద్ద హీరోగా చలామణి అవ్వాలని లేదు. నేను చదివిన చదువుకు చేస్తున్న ఉద్యోగం సమా జంలో మంచికి ఉపయోగపడితే చాలు అని నాయుడుపేటఅర్బన్ సీఐ బాబి నేటి దినపత్రిక సూర్యతో పంచుకున్నారు. ఫలానా సార్ దగ్గరికి వెళ్తే తప్ప కుండా న్యాయం జరుగుతుందని బాధితులు విశ్వసిస్తే చాలు మా పోలీస్ డిపార్ట్మెంట్ హీరో అయినట్లే. ఎన్నో ప్రాంతాల్లో పనిచేశా నన్ను ప్రజలు ఆదరించారు. అది చాలు ఉన్నతా ధికారులు కూడా నన్ను నమ్మారు. అందుకే కీలక బాధ్యత లు అప్పగించారు. ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తా అసలు పోలీసు ఉద్యోగం అంటే ఎన్నో సవాళ్లు రోజుకి ఎన్నో ఫిర్యాదులు, బాధితులు స్టేషన్ వస్తుంటారు. ఆ రెండు వర్గాల్లో ఒకవైపున్యాయం ఉంటుంది. అది గుర్తించగలిగితే చాలు. డ్యూటీ చేసినట్లే అంతేకానీ తప్పు నువ్వు ఒప్పు చేయమని సిఫారసులకు తలొగ్గి చేస్తే ఖాకీ దుస్తులు ధరించడంలో అర్థం లేదు.

**నేటి దినపత్రికసూర్య...** మహిళల భద్రతపై ఏమైనా ప్రత్యేక చర్యలు తీసుకున్నారా?

**సీఐ బాబి...** మహిళభద్రత కోసం ఎప్పటికప్పుడు బస్టాండ్ లో, రద్దీగా ఉండే ప్రాంతాలలో, దేవాలయ పరిసర ప్రాంతాలలో పర్యవేక్షించడం జరుగుతుంది. కాలేజీ, స్కూల్ విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వడంతో పాటు గుడ్ టచ్.. బ్యాడ్‌టచ్ లాంటి మోటివేషన్ చేయడం. ప్రయాణించే మహిళలకు ఆటో సేఫ్, క్యూఆర్ కోడ్ విధాన తీసుకోవచ్చా. ఎక్కడైనా మహిళలపై క్రైమ్ జరిగితే సత్వర న్యాయం చేయడానికి కృషి చేస్తాం. అన్యాయం జరిగిన వారికి విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తున్నాం.

**నేటి దినపత్రికి సూర్య...** సాధారణ పౌరులకు పోలీస్ అంటే భయం కాకుండా, ఫ్రెండ్లీ పోలీసింగ్ అనిపించేలా మీ సిబ్బందికి ఎలాంటి సూచనలు ఇచ్చారు?



**సీఐ బాబి...** ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే బాధితుల పట్ల ఫ్రెండ్లీగా ఉండడం.. నేరస్తులపట్ల కఠినంగా వ్యవహరిస్తానని బాధితులకు న్యాయం జరుగుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుడు నుండి రిసెప్షన్ వద్ద పిటిషన్ తీసుకోవడం, అక్షరాస్యత లేని వారికి డ్రాపింగ్ చేసి ఇవ్వడం. అక్కడ ఏమైనా సిబ్బంది చేతివాటం చూపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరస్తులకు కాదు యాక్షనే ఉంటుంది. బాధితులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్.

**నేటి దినపత్రిక సూర్య...** మద్యం,గంజాయి, చోరీలు, నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**సీఐ బాబి...** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ చెంచు బాబు ఆదేశాల మేరకు మద్యం, గంజాయి, చోరీలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, గంజాయి, మద్యం, వినియోగించే వారి విషయంలో ఇప్పటివరకు కఠినంగానే వ్యవహరిస్తున్నా, అయినప్పటికీ కొందరు దొడ్డిదారిలో విక్రయిస్తూ, వ్యసనానికి బానిసలై వారి జీవితంతో పాటు కుటుంబ పరువును తీస్తున్నారు. మత్తు పదార్థాలపై స్కూళ్లల్లో, కాలేజీల్లో మోటివేషన్ ఇస్తూనే ఉన్నాము. ఇలాంటి సంఘటన జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కట్టడి జరిగేలా చూస్తున్నాం. పెట్రోలింగ్ పోలీసులువద్ద టెస్టింగ్ కిట్ల ద్వారా గంజాయి, మద్యం సేవించిన వారిని గుర్తించి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము.

**నేటి దినపత్రిక సూర్య...** ట్రాఫిక్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**సీఐ బాబి...** ట్రాఫిక్‌పై వాహన వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్‌ను వీలైనంతవరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వాహనదారులు, పట్టణ వాసులంతా కలిసి కట్టుగా ఉంటేనే పరిష్కార మార్గాలు దొరుకుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే ఇకపై జరిమానాలు, కేసులు విధిస్తామన్నారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనలపై కఠినంగా వ్యవహరిస్తామని, వాహనానికి సంబంధించిన అన్ని పేపర్స్ ఉండాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని, మైనర్లు వాహనం నడిపితే వారి తల్లితండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మద్యం సేవించి వాహనం నడిపితే మోటారు వాహన చట్టం కింద జైలు శిక్ష, జరిమానాలు తప్పవన్నారు. ప్రజలు, వాహనదారులు సహకరిస్తే ట్రాఫిక్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు.

## బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా నాలి మధుసూదన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షునిగా గూడూరు పట్టణానికి చెందిన నాలి మధుసూదన్‌ను నియమించారు. భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాశ్ జాతవ్ సూచన మేరకు ప్రధాన కార్యదర్శి ఏడివి రక్ష పాల్‌సింగ్ నియమించారు. మధుసూదన్ విశ్వ హిందూపరిషత్ బాధ్యులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసేవారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పనిచేస్తోంది. ఈ క్రమంలో నాలి మధుసూదన్‌ను బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పట్ల పట్టణంలో పలు కార్మిక సంఘాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. మధుసూదన్ మాట్లాడుతూ తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించేందుకు తోడ్పాటు అందించిన ఎన్డీఏ కూటమి ఎన్‌సిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు సూచనల మేరకు ప్రకటించిన భారతీయ మజ్దూర్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు బీజేఎంఎస్ నాయకులకు, కార్యకర్తలకు కార్మిక సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు వారి కుటుంబాల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.



## ఘనంగా అన్నదాత సుఖీభవ పథకం పంపిణీ

**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబి.పురంలో ఎంపీడీఓ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు అన్నదాత సుఖీభవ పథకం పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఏఓ మురళీకృష్ణ ఎంపీడీవో మాలతిలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకు కోనేటి ఆదిమూలంకు పూలమాలలతో బాణాసంచాతో పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు పేరు స్వాగతం పలికారు. 7421 మంది రైతులకు ఐదు కోట్ల తొమ్మిది వేల రూపాయల అన్నదాత సుఖీభవ నగదుల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానంలో భాగంగా అన్నదాత సుఖీభవను ఆయన రైతాంగానికి ప్రభుత్వం పంపిణీ చేసిన నగదు చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగానికి ప్రతిపాదించిన అన్నదాత





సుఖీభవలో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పంటలు పండించేందుకు తోడ్పడ్డారని అలాంటి మన ముఖ్యమంత్రి భారత్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతాంగానికి ఆర్థిక సహాయం అందించారని 24 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గ్రామాలలో ఎక్కడికైనా సరే ఎవరైనా 24 గంటలు సరఫరా సప్లై కాక పోతే వెంటనే నా దృష్టికి తేవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పడం జరిగింది. ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ సరఫరాను అన్ని లోతట్టు ప్రాంతాలకు గ్రామాలకు కూడా అవకాశం కల్పించిందని తెలియపరిచారు. అదేవిధంగా సత్యవేడు నియోజకవర్గంలోని మహిళల అభివృద్ధికి మంజూరు చేయించారని చెప్పడం జరిగింది. అలాగే ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాలను ప్రతి కుటుంబాలకు చూడాలని ఆదేశించడం జరిగింది. దానితోపాటు గోవులు కలిగి ఉన్న ప్రతి రైతులకు షెడ్డులను నిర్మించే విధంగా ప్రతిపాదనలు చేస్తాము అని హామీ ఇచ్చారు.

## ఇస్కాన్ పోటీలలో విద్యార్థినుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమిని సందర్భంగా జిల్లా స్థాయిలో ఇస్కాన్ సంస్థ నిర్వహించిన పలు పోటీలలో శ్రీపద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభతో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి కళాశాలలో వారిని మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఇస్కాన్ నిర్వహించిన ఇంగ్లీష్, తెలుగు భాషలలో వ్యాచరచన, డిబేట్, డ్రాయింగ్ వంటి అంశాలపై ప్రతిభతో బహుమతులు సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. భగవద్గీత ఉపనిషత్తుల సారమని, నిత్య దైనందిన జీవితంలో శ్రవణ, పఠన, పాఠణ, మనన, ధారణాధుల ద్వారా ఏకాగ్రత లభిస్తుందని తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయండి

**- టూటౌన్ సీఐ నాగార్జున రెడ్డికి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో తరచూ వివాదాలతో అక్కడ పని చేస్తున్నటువంటి సిబ్బంది పైన దాడి జరుగుతుందన్నారు. నిన్నటి దినం సెక్యూరిటీ, శానిటైజర్ వర్కర్స్, సిస్టర్స్ పైన తాగిన మైకంలో దాడికి దిగే ప్రయత్నం చేశారన్నారు. గతంలో కూడా ఇదేవిధంగా అర్ధరాత్రి వేల సమయంలో రెండు వర్గాలు వారు రాళ్లతో, కర్రలతో, కత్తులతో, దాడి చేసుకుని అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని పేషెంట్స్‌ని భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళల్లో పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి రక్షణగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోద్ద గోపి ,రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారుశీల, బుచ్చినాయుడు కండ్రిగ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, ఏఐటీయూసీ నాయకులు జనార్దన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి రూ.13.23 లక్షల ఆదాయం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృత సందర్భంగా నాలుగు రోజులు ఆలయానికి 13 లక్షల 23 వేల 922 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వక అధికారి కృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల నీలాల వేలంపాట ద్వారా 1, 27,000, హుండీ ద్వారా మూడు లక్షల 77, 262, సేవా టికెట్లు ద్వారా ఆరు లక్షల 5 వేల 600, పుష్కరిణి వద్ద దుకాణాలకు సంబంధించి 6000 రూపాయలు, చందాలు 1,72,000, గత నెలలో ఆడికృత సేవా టికెట్లు 36 వేల రూపాయలు, మొత్తం ఆదాయం 13 లక్షల ఇరవై మూడు వేల 922 ఆదాయం వచ్చింది అన్నారు. దీంట్లో ఖర్చు పోను మిగిలిన ఆదాయాన్ని ఖజానాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆడికృత్తిక సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రవి యాదవ్, బిజెపి నాయకులు రాజశేఖర్, చిరంజీవి రెడ్డి, గ్రామస్తులు ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలో ప్రింటర్ చోరీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు సేవా కేంద్రంలో ప్రింటర్ చోరీకి గురైంది. బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధిలోని రైతు సేవా కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు గదికి అమర్చిన తాళాలను పగలుగొట్టి లోనికి ప్రవేశించి గదిలోని రైతులకు ఉపయోగపడే సామాగ్రిని చిందర వందర చేశారు.జరిగిన విషయాన్ని గుర్తించిన రైతు సేవా కేంద్రంలోని ఉద్యోగులు ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా, బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి జరిగిన సంఘటనపై వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వెనుకబడిన వర్గాలకు మద్దతుగా ఎన్‌డిఎ

**- బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వెనుకబడిన వర్గాలకు మద్దతుగా ఎన్‌డిఎ కూటమి నిలవడం హర్షనీయమని బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రజాస్వామ్యం అతిపెద్దదని, ఇక్కడ ప్రతి పదవి, ప్రతి నిర్ణయం ఒక ప్రత్యేకమైన సందేశాన్ని ఇస్తుందని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులు కేవలం రాజ్యాంగ పదవులు మాత్రమే కాదని, సమాజం లోని అన్ని వర్గాలకు ప్రతినిధిత్వం కలిగించే ప్రతీకలు అని, ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ కూటమి తీసుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుందని, సిపి రాధాకృష్ణన్ ఒక సాధారణ పేద కుటుంబంలో జన్మించారని, విద్యాభ్యసని సహితం ఎన్నో ఒడిదుడుకులు కష్టాలు ఎదుర్కొంటూ సాధించారని, ఆయన తమిళనాడు రాష్ట్రంలోని కొంగు వెల్లార్ గౌండర్ అనే వెనుకబడిన వర్గానికి చెందిన వారని తమిళనాడు రాష్ట్రంలో ఈ వర్గం సామాజికంగా ఆర్థికంగా ఎన్నో దశాబ్దాల పాటు వెనుకబడి ఉందని, ఓబిసి వర్గానికి చెందిన రాధాకృష్ణన్ ఎంపిక ఒక సామాజిక, రాజకీయ విప్లవంగా చూడవచ్చునని, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే ఈ నిర్ణయం భారత రాజకీయాల్లో సమానత్వం, సమాజసేవ, ప్రజల ప్రాతినిధ్యం బలపరిచే ఒక గొప్ప నిర్ణయమని, రాధాకృష్ణన్‌కి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. ఎన్‌డిఎ కూటమి పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.

## సహజ వ్యవసాయంలో దేశీయ గోవుల పాత్ర వివరాలు తెలపండి

**- పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి ప్రస్తావన**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దేశీయ ఆవుల లభ్యతపై ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సహజ పద్ధతులు పెరుగుతున్న వేళ, దేశీ ఆవుల కొరత రైతులకు పెద్ద అడ్డంకిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, దేశీ ఆవు జాతుల సంరక్షణ, అభివృద్ధి, పెంపకానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై సమాచారం కోరారు. అలాగే, రైతులకు దేశీ ఆవుల పెంపకం కోసం అందిస్తున్న ప్రోత్సాహకాలు, గత మూడు సంవత్సరాల్లో లబ్ధిదారుల వివరాలు, భవిష్యత్‌లో తీసుకోబోయే కొత్త కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి ఎస్.పి.సింగ్ బాఘేల్ సమాధానంగా, దేశీయ ఆవుల సంరక్షణకు కేంద్రం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 2019 పశుగణన ప్రకారం, దేశంలో 193.46 మిలియన్ పశువులుండగా, వీటిలో 73.45% దేశీయ జాతులవని చెప్పారు. గత మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 8.55 కోట్ల కృత్రిమ గర్భధారణలు నిర్వహించగా, 2.78 కోట్ల రైతులు లబ్ధి పొందారని తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 91.61 లక్షల కృత్రిమ గర్భధారణలు జరిగి, 18.52 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని పేర్కొన్నారు. ఆవుల నాణ్యత పెంపు కోసం లింగ క్రమబద్ధీకరించిన వీర్యం, ఐవీఎఫ్ టెక్నాలజీ వంటి ఆధునిక పద్ధతులు వినియోగిస్తున్నారని తెలిపారు. గుంటూరు, చింతలదేవి లాంటి ప్రాంతాల్లో ఐవీఎఫ్ కేంద్రాలు, గోకుల్ గ్రామాలు ఏర్పాటు చేశారన్నారు. దేశవ్యాప్తంగా 38,736 సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇచ్చారు. వీరిలో 4,746 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటి ఉద్దేశ్యం దేశీయ ఆవుల రక్షణతో పాటు, సహజ వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం, రైతుల ఆదాయం పెంచడమే అని మంత్రి తెలిపారు. దీనిపై ఎంపి మాట్లాడుతూ రాష్ట్రాలతో సమన్వయం పెంచుకోవాలని, దేశీయ ఆవుల పెంపకాన్ని





## మా గోడు వినిపించుకోండి మహాప్రభో

**- బండారుపల్లి గ్రామస్తులు నిరసన**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** బండారుపల్లి వీధులలో వర్షం నీరు పక్కకు మళ్లించాలని బండారు పల్లి గ్రామస్తులు బండారుపల్లి సచివాలయం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బండారుపల్లి మిల్లి వీధి, నడివీధి, కడవీధులు గత 2 నెలలుగా వర్షపునీరు ఎటు పోలేని స్థితిలో నీరు నిలవగా ఉన్నది. రోడ్డుపైనే నిల్వ ఉన్నవి, అవి మగ్గి పురుగులు పట్టి రంగు మారిన నీళ్లలో ప్రజలు నడుచుకుంటూ పోతున్నారు. దీని ఫలితంగా ఆ ప్రాంత ప్రజలకు జ్వరాలు, జలుబులు, దగ్గులుతో బాధపడుతున్నారు. సచివాలయం సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు వర్షపు నీరు పోవడానికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ సచివాలయం వద్ద గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులను ఎంత విన్నవించుకున్నా స్పందన లేదు. మీరే మాట్లాడుకొని చేసుకోండి అని ఉచిత సలహాలు చెబుతున్నారు. సచివాలయం సెక్రటరీ వస్తాడు, చేస్తాడు అంటున్నారే కానీ పై అధికారులు దీని గురించి స్పందించడం లేదు. సెక్రెటరీ వలన కావటం లేదు. అతనికి ఎవ్వరు సహకరించడం లేదు. ఇప్పుడు కైన పై అధికారులు స్పందించి రోడ్లలలో నిల్వ నీరును పక్కకు మళ్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతి తీసుకోవాలి

**- శ్రీకాళహస్తి డిఎస్పి కె నరసింహామూర్తి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చింది. సంబంధిత పోలీసులు అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటు చేయాలని డీఎస్పీ కే నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు శ్రీకాళహస్తి ఆర్డిఓ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే విధంగా ఏర్పాటు చేశారు. సింగిల్ విండో ద్వారా వినాయక మండపాలు ఏర్పాటు కోసం ఆర్డీవో కి కమిటీ వివరాలు, ఏప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు. అనే చిరునామా, పోలీసు స్టేషన్ పరిధి,విగ్రహానికి సంబంధించిన వివరాలు అందజేయాలి. నిమజ్జనం ఎక్కడ చేస్తారు, ఎప్పుడు చేస్తారు, ఎప్పుడు తీసుకెళతారు అనేది కూడా దరఖాస్తులో పూర్తి చేయాలి. వినాయక విగ్రహాలు రహదారులుపై ఏర్పాటు చేయరాదని, వాహనాలు రాకపోకలాకు అంతరాయం కలిగించరాదన్నారు. అదేవిధంగా వినాయక చవితి పండుగ సందర్భంగా డీజేలకు టపాకాయలకు అనుమతి లేదు. ఇతర మతస్తులను కించపరచడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి కే. నరసింహమూర్తి హెచ్చరించారు. పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**అరాచకాలకు, అవినీతికి వైకాపా కేరాఫ్ అడ్రస్ అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్రకుమార్ మాట్లాడుతూ వైకాపా అంటే అరాచకాలు, అవినీతికి, అసత్య ప్రచారాలకు మారు పేరు అని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న అరాచకాలను, అసత్య ప్రచారా లను కొనసాగిస్తూనే ఉంటుందని, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులు రాకుండా చేయడం, రుణాలు, నిధులు రాకుండా చేయడం కోసం ,సంక్షేమ పథకాలను నీరుకార్చడం కోసం పనికట్టుకొని వైకాపా తన సామాజిక మాధ్యమాలు, సొంత మీడియా అనుబంధ టీవీ చానెళ్ల ద్వారా రాష్ట్రంపై, కూటమి ప్రభుత్వంపై, టిడిపిపై, టిడిపి నాయకులపై విషం కక్కుతూ అసత్య ప్రచారాలు చేస్తోందని,పెట్టుబడులు రాకుండా చేయడం కోసం అసత్య ప్రచారాలు, మతాలు మధ్య, కులాల మధ్య వైషమ్యాలు పెంచడానికి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావడంతో జీర్ణించుకోలేక వాటిపైన కూడా విషం చిమ్ముతూ తప్పుడు ప్రచారాలకు దిగారని, వైకాపా వలన, జగన్మోహన్‌రెడ్డి వలన మన రాష్ట్రానికి , ప్రజలకు నష్టం తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. వైకాపా అసత్య ప్రచారాలు పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## గుండుబావిలో వ్యక్తి శవం లభ్యం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ గుండు బావి నందు గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లభ్యమయింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్ఐ లోకేష్ తన సిబ్బందితో మృతదేహాన్ని గుండుబాయి నుండి బయటకు తీసి ఆటోలో పలమనేరు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. ఎస్ఐ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య మగ వ్యక్తి శవం లభ్యమైంది. ఇతను ఎవరో అనేది దర్యాప్తు చేస్తున్నాం. అతని బావిలో పడిపోయాడా? లేదా మరి ఇంకేదైనా కోణం ఉందా? అనేది తెలియాల్సి ఉంది. పై ఫోటోలో ఉన్న మృతుడిని ఎవరైనా గుర్తిస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొడి తడి చెత్త సేకరణకు ఆధునిక విధానం : నగర్ కమిషనర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి చెత్త –పొడి చెత్త సేకరణకు ఆధునిక విధానాన్ని చేపడుతున్నామని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నరసింహప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ నర సింహ ప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరు డంపింగ్ యార్డ్‌లోని, లక్షా 42 వేల మెట్రిక్ టన్నుల బయో వేస్ట్‌ను అక్టోబర్ రెండవ తేదీ నాటికి, పూర్తిగా తొలగించడానికి చర్యలు చేపట్టామన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణకు, ఐటీసీ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ నూతన విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. అలాగే ప్రస్తుతం సాంబయ్య కండ్రిగ రోడ్డును కూడా నిర్మాణ పనుల్లో భాగంగా పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందని త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తారన్నారు. ఒకటో డివిజన్లో సైతం రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టినట్లు ఈ సంద ర్భంగా కమిషనర్ మీడియాకు వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో చిత్తూరు నగరంలోని ప్రధాన డ్రైన్ మరమ్మతుల కోసం ప్రతిపాదన సిద్ధం చేశామని దీనిని కూడా త్వరిత గతిన పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికలు చెప్పారన్నారు. రానున్న రోజుల్లో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.



## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన మదర్ తెరిసా కళాశాల విద్యార్థులు



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఒంగోలు పట్టణంలోని పర్వత రెడ్డి ఆనంద్ మినీ ఇండోర్ స్టేడియం నందు ఆర్గనైజర్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ నందు మదర్ తెరిసా కళాశాల విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగురవేశారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పైగా పాల్గొన్న ఈ పోటీల్లో మదర్ తెరిసా విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా 6 మంది విద్యార్థులు స్వర్ణ పథకాలను ఏడుగురు విద్యార్థులు రజత పథకాలను 15 మంది విద్యార్థులు కాంస్య పథకాలు సాధించారు. వీరికి టీమిండియా కరాటే హెడ్ కోచ్ కీర్తిన్ కొండూరు గారిచే పథకాలు ప్రశంస పత్రాలు అందించబడ్డాయి. ఈ సందర్భంగా మదర్ తెరిసా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మదర్ థెరిసా కళాశాలవిద్యార్థులు కేవలం క్రీడా ప్రతిభ మాత్రమే కాకుండా కష్టపడి లక్ష్యాలు సాధించే స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. మదర్ థెరీసా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ మాట్లాడుతూ...భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి తమ విద్యాసంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలియజేశారు. కరాటే మాస్టర్ డాక్టర్ సదాశివను విద్యార్థులను అభినందించారన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి ఆలయంలో మంగళవారం సాయంత్రం పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, శుద్ధి జరిగింది. ఉదయం 10 గంటలకు ఆచార్య రుత్విక్ వరణం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి మేదినీ పూజ, మృత్సంగ్రహణం, సేనాధిపతి శుద్ధి రాత్రి గంట, శుద్ధి ఏకాంత సేవ వేద పండితులు మంత్రోచ్ఛారణమా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రవి సూపర్డెంట్ మునిశేఖర్, కంకణ భట్టాచార్యులు మురళీకృష్ణ, ప్రధాన అర్చకులు గోపాల ఆచార్యులు శబరి రమేష్ శ్రీ హర్ష భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## కొడుకుపై తండ్రి కొడవలితో దాడి



**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** కుమారుడిపై తండ్రి కొడవలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు మండలంలోని పెద్ద కొండా మరి గ్రామానికి చెందిన అంజప్ప పక్క గ్రామంలో ఓ మహిళతో గత 15 సంవత్సరాలుగా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. అప్పటి నుంచి ఇంటికి రాకుండా చౌడేపల్లిలో సంత గేటు వద్ద టైలరింగ్ వృత్తి చేసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డుల మార్పిడి సందర్భంగా అతని పేరు రేషన్‌కార్డులో మార్చి రాసుకున్నాడు. దీంతో ఇదేమిటని అంజప్ప కుమారుడు విజయ్ కుమార్ , అమరావతి అల్లుడు వెంకట రమణలు వెళ్లి ఇదేమిటని ప్రశ్నిస్తే తండ్రి అంజప్ప కోపోద్రికుడై కొడవలి, కత్తెరలతో తమపై దాడి చేసినట్లు వారు వివరించారు. గాయాలపాయలైన తమను స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలని ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## భూ తగాదాలో వ్యక్తి గాయాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** భూమి తగాదాలో వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే రామసముద్రం మండలం అరికల పంచాయతీ ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మునిరత్నం రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి(26) పొలం వద్ద అమర్నాథ్ రెడ్డి శాంతమ్మ తనతో గొడవపడ్డారని గాయాలు అయిన తనను కుటుంబ సభ్యులు పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారని బాధితుడు వాపోయాడు



# పెద్ద చెరువును పరిరక్షించాలి

### - చెరువు కట్టను తవ్వేయడంపై అధికారులపై ఆగ్రహించిన ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరుకు తలమానికమైన పెద్ద చెరువును పరిరక్షించాలని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆక్రమణదారుల కోసం అధికారులు చెరువుకు గండి కొట్టి చెరువులోని నీటిని రైతుల పంట పొలాల్లోకి వదిలేసారని పత్రికలలో రావడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దీంతో మున్సిపల్ రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుకు గండి కొట్టడానికి గల కారణాన్ని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు ఆయకట్టు ప్రాంతంలోని పలువురి ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో నీటిని మళ్లించినట్లు తెలపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నీటిని మల్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ కట్టను తవ్వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పట్టణ ప్రజలకు ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే కట్ట మరమ్మతు పనులు పునరుద్ధరించి సప్లై ఛానల్ ద్వారా నీటిని తరలించే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఇక చెరువు ఆక్రమణలకు గురి కాకుండా వెంటనే హద్దులను గుర్తించి పరిరక్షించాలన్నారు. సమావేశంలో తహసిల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఇరిగేషన్ డిఈ చొక్లానాయక్, ఏఈ లక్ష్మీనారాయణ, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని తాపీమేస్త్రీలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు తాపీమేస్త్రీలు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. పుంగనూరు ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కారణంగా తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన తెలియజేశారు. తక్కువ ధరకే పనులు చేయిస్తామని నాసిరకం పనులతో ప్రజలను ఏమార్చుతున్న ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.దీనిపై తన వంతు సహకారం మీకు ఉంటుందని అయితే మేస్త్రిలందరు ఐక్యంగా ఉంటూ యూనియన్ గా ఏర్పాటై ఒక్క మాటపై అందరు ఉంటూ సమస్యలపై పోరాడాలని వారికి తెలియజేశారు.ఎప్పుడు ఈ అవసరం వచ్చిన మీకు అండగా నిలుస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### - డీజే లకు అనుమతి లేదు : సిఐ శ్రీకాంత్ రెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు విగ్రహాలు ఏర్పాటు చేసే గ్రామస్తులు, వినాయక కమిటీలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసులు అనుమతులు తీసుకోవాలి అని సీఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఏర్పేడు లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వినాయక విగ్రహాలు ఏర్పాటుపై పలు సూచనలను ఇచ్చారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కమిటీలు గ్రామస్తులు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవడం వల్ల ప్రతి విగ్రహం ఏర్పాటుకు పోలీసులు నంబర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు సమయంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కమిటీలకు ఆయన సూచించారు. చవితి సంబరాలలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజేకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. డీజేలను అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న ఇతర డాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలుపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగదని ఇందుకు ప్రతి పౌరుడు ప్రతి కమిటీ సహకరించాలని సిఐ బి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వినాయక చవితిని ఆనందోత్సాహాల మధ్య ఆధ్యాత్మిక భావంతో పండుగ సంబరాలు జరుపుకోవాలని తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీఓకు ఘన సన్మానం

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** వృత్తిరీత్యా విశిష్ట సేవలు అందించి 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న నాయుడుపేట ఎంపీడీవో కే సురేష్ బాబును ఎంపీపీ గురుకుల ధనలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మల్లు గోపాల్, కార్యదర్శులు గోవిందయ్య,భారతి, సుజాత,వెంకటేశ్వర్లు,నరేష్ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల సంరక్షణ కోసం శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

### - మహిళ కార్మికులకు శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు స్పష్టీకరణ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వరదయ్య పాలెం మండలం శ్రీ సిటీ మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు.శ్రీసిటీలో పెక్స్ ఇండియా కంపెనీ, అపోలో టైర్స్ కంపెనీలలో శ్రీసిటీ పోలీసుల అవగాహన కార్యక్రమం సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు అఘాయిత్యాలపై రక్షణ కోసం ప్రభుత్వం కల్పించిన శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు స్పష్టం చేశారు.శ్రీసిటీలోనీ పెక్స్ ఇండియా కంపెనీ, చిన్నపాండూరులోని అపోలో టైర్స్ కంపెనీలలో శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కంపెనీలలో పనిచేసే మహిళా కార్మికులకు మహిళలపై జరిగే నేరాలు, శక్తి యాప్, సైబర్ నేరాలు రోడ్డు భద్రత, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం చేసేవారిపై తమకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేవిబి పురంలో అన్నదాత సుఖీభవ రూ.5.07 కోట్లు పంపిణీ



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** అన్నదాతలకు అన్నీ విధాలుగా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం కేవిబి పురం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలానికి చెందిన రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు క్రింద రూ. 5.07 కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలో ఇంకా ఎవరైనా అర్హులైన లబ్దిదారులు ఉంటే వారు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అన్న దాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వంగా మారిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం రైతులకు సబ్సిడీ కి నవధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలను ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ కార్యవర్గ సభ్యులు ఎన్నిక











**కుప్పం, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్‌ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ అంబ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లైనస్టిక్ ఇయర్ 2025 – 2026 గాను ప్రెసిడెంట్ సుదర్శన్ , కార్యదర్శి శివ తేవర్, కోశాధికారి లెనిన్ బాబు , 1 వ వైస్ ప్రెసిడెంట్ సెల్వం , 2 వ వైస్ ప్రెసిడెంట్ శిరీష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిని డిస్ట్రిక్ట్ గవర్నర్ అశ్వత్ నారాయణ ఆమోదించినట్లు తెలిపారు.

# తిరుమలలో భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు నీటి నిల్వలు

## అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో అదనపు ఈవో తిరుమల, తిరుపతి ప్రాంతాలలోని అన్ని డ్యాములలో నీటి లభ్యత, వినియోగంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలలోని డ్యాముల దృఢత్వంపై సమగ్ర నివేదిక అందించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత నీటి నిల్వలు 2025 డిసెంబర్ వరకు భక్తుల అవసరాలకు సరిపోతాయన్నారు. రాబోయే కార్తీక మాసంలో వర్షపాతం ఆధారంగా భవిష్యత్ అవసరాలకు సరిపడే విధంగా నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. తిరుమలలో గోగర్భం, కుమారధార, పసుపుధార, పాపవినాశనం, ఆకాశగంగ, తిరుపతిలోని కళ్యాణి డ్యాములలో ప్రస్తుతం భక్తుల అవసరాలకు తగిన నీటి నిల్వలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోవడానికి అవకాశాలను పరిశీలించాలన్నారు. గత 5 నుండి 10 సంవత్సరాల వరకు నీటి లభ్యత, వర్షపాతం, వినియోగం, వృథా విడుదలపై నిపుణులచే సమగ్ర ఆడిట్ నిర్వహించాలన్నారు. నీటిని ప్రణాళికబద్ధంగా వినియోగించుకుంటే, నిరంతర సరఫరా సాధ్యమని చెప్పారు. తిరుమలలోని వాణిజ్య సంస్థల నీటి బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ ఈఈ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 20 ఎర్రచందనం దుంగలు

## రెండు కార్లు స్వాధీనం... ఒక స్మగ్లరు అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కరకంబాడీ-మామండూరు మార్గంలో ఆంజనేయపురం వద్ద వాహనాల తనిఖీల్లో 20 ఎర్రచందనం దుంగలు పట్టుబడగా, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి నుంచి మామండూరు రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున రెండు కార్లు వేగంగా వస్తుండగా, అడ్డుపడి ఆపారు. ఒక వాహనంలోని డ్రైవర్ పారిపోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా, వాటిలో 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వ్యక్తిని కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దుంగలు, వాహనాలతో సహా పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# అమరావతి వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అమరావతి (వెంకటపాలెం) శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తుపూజ, వాస్తుహోమం నిర్వహించారు. అనంతరం స్నపన తిరుమంజనం జరిగింది. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు.సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట, అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు. ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభి మంత్రణ, పవిత్రసమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21న ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమాలు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సందీప్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.






# కరాటే పోటీల్లో విజయవాణి విద్యార్థి ప్రతిభ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం విజయవాణి ఈ-టెక్నో , ఒలంపియాడ్ పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న చంద్రమౌళి కరాటేలో ప్రతిభ చూపాడు. చెన్నైలో ఈ నెల 17 వతేదీ నిర్వహించిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో 3 వబహుమతి సాధించారు. మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శ్యామలారెడ్డి చంద్రమౌళిని అభినందించి కరాటే గురువుకు కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, ప్రతిభతో చదువులోనే కాకుండా సహ విద్య కార్యక్రమాల్లోను ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్

# భక్తురాలికి అప్పగింత

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగళూరుకు చెందిన జ్యోత్స్న అనే భక్తురాలు 18వ తేదీ రాత్రి సర్వదర్శనం క్యూలైన్‌లో స్కానింగ్ సమయంలో తన రూ.2,07,494 ఉంచిన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకుంది. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ జీ.రాజీవ్ హ్యాండ్ బ్యాగ్‌ను గుర్తించి భద్రపరచి భక్తులకు సమాచారం అందించారు. మంగళవారం వేకువజామున వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో సదరు భక్తురాలికి హ్యాండ్ బ్యాగ్ తిరిగి అప్పగించారు. టీటీడీ సిబ్బందికి భక్తురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం... ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** రాయలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటో ప్రపంచానికి చూపుతుందని,, మనసులను మదిలోని భావాలను కదిలించే శక్తి ఒక్క ఫోటో చూపించగలరని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్టులు రామకృష్ణారెడ్డి ప్రవీణ్‌కుమార్ భాగవతులు శ్రీనివాసులు ఫోటోగ్రాఫర్లు జయంత్‌కుమార్, గోపిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి కొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి కొట్టే సుబ్రమణ్యం రెడ్డిలు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## శాంతి ప్రియకు డాక్టరేట్ ప్రదానం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:శ్రీపద్మావతి మహిళా వర్సిటీ పరిశోధన విద్యార్థిని కే.శాంతి ప్రియకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్య బి.విజయలక్ష్మి మార్గదర్శకత్వంతో 'ఎంపవరింగ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ త్రూ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్.పి.ఓలు)' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని కే.శాంతి ప్రియకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. కే.శాంతి ప్రియకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో చందనంతో అభిషేకం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు చందనంతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వ కార్యదర్శి కృష్ణ నాయక్ మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, బిజెపి నాయకుడు రాజశేఖర్, చిరంజీవి రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉచిత పథకాలు లాగానే విద్యను ప్రోత్సహించాలి - ఏఐఎస్ఎఫ్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ సిక్స్ లో భాగంగా ఆగస్టు 15 న శ్రీ శక్తి ఉచిత బస్సులను రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఈ అవకాశాన్ని స్త్రీలందరూ వినియోగించుకోవడానికి ఎగబడుతున్నారు. అదే ప్రభుత్వ విద్యకి వచ్చేసరికి శూన్యం అని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కొగిలి. మునిచందు తెలిపారు. ప్రతి దాన్ని ఉచితంగా కోరుకునే రాష్ట్ర ప్రజలు ఉచిత విద్యను మాత్రం ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. ప్రభుత్వాలు నేడు ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను ఏవి కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో లేకపోయినప్పటికీ వేల రూపాయలు ఖర్చు పెడుతూ ప్రభుత్వ పథకానికి గండి కొడుతున్నారు. గతంలో మన తాత ముత్తాతల కాలంలో ప్రభుత్వ బడులలో చదువుకుని లోకజ్ఞానాన్ని పెంచుకున్నటువంటి ఎందరో మహానుభావులు ఉన్నారన్నారు ఇంకనైనా ప్రజలు తమకున్న హక్కులను పథకాలను సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాను అని అన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణం దయనంద్ నాయుడుకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నాయుడు బిల్డింగ్స్‌లో ప్రమాదవశాత్తు కాలు జారీ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న దయానంద్ నాయుడును శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్,పఠాన్ ఫరీద్, సాధనమున్న రాయల్, బుల్లెట్ జయ శ్యామ్, పులి రామచంద్ర, చిర్రి నాగేశ్వరావు, మధు రెడ్డి, శ్రీనివాసులు జెట్టి, కామీవెంకటేశ్వర్లు, బాల తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతిని ప్రేమిద్దాం.. మట్టి గణపతిని పూజిద్దాం : ఎస్సై గోపి

**-డీజే వినియోగం నిషేధం -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**-పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి**
**- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**
**-మండపాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**
**-మండపాల వద్ద అసంఘటిత కార్యక్రమాలు చోటు చేసుకుంటే నిర్వాహకులే బాధ్యులు**
**-పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**



**బాలాయపల్లి,మేజర్ న్యూస్:** పర్యావరణాని కి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలనివినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలనివినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకోవచ్చు. అయితే, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వేడుకలు నిర్వహించకూడదని బాలాయపల్లి ఎస్సై గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు డిఎస్పి గీత కుమారి ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని పేర్కొన్నారు.వినాయక చవితి పండుగ ఒక ప్రత్యేకత కలిగి ఉన్న పండుగ అని ప్రకృతిలో మమేకమయ్యే , పర్యావరణ సమతుల్యత కాపాడే సహజ సిద్ధమైన పూలు మొక్కలు, ఆకులతో పూజించే ఆచారం కలిగి ఉన్న పండుగ అన్నారు.. మట్టి గణపతి విగ్రహాలను తీసుకుని వొచ్చి ప్రతీ ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో మనం కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.వినాయక విగ్రహాల ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్య చేయాలని కోరారు. ప్రకృతిలో మమేకమవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాదించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందన్నారు. కాబట్టి వినాయక చవితి ఉత్సావాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు వాతావరణాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా, శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహాలను అధికారులు నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలని, ధ్వని కాలుష్యం నియంత్రణ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత డెసిబుల్స్‌కు మించి ధ్వని విస్తరించకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. అలాగే, డీజేలవినియోగంపై కూడా నిషేధం విధించారు. వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులుఅన్నిఏర్పాట్లుచేశారని, విస్తృతంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాలను కూడా ప్రముఖ స్థలాలలో ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఎస్సై గోపి వెల్లడించారు. పండుగ సందర్భంగా ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, 100నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. అంతేకాకుండా, పండుగ సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సైగోపి హెచ్చరించారు.



## క్వారీ అనుమతులపై విచారణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బంధార్లపల్లి సమీపంలో ఉన్న యద్దెలబండ క్వారీ అనుమతులపై జిల్లా మైన్స్ అధికారులు విచారణ చేపట్టారు. బంధార్లపల్లి ఎద్దుల బండ క్వారీ కి అనుమతులు ఇవ్వడం పట్ల గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి క్వారీ అనుమతులను రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీంతో జిల్లా మైనింగ్ అధికారులు వెదురుకుప్పం తహసిల్దారు బాబు, ఎస్సై వెంకటసుబ్బయ్య లతో కలిసి విచారణ చేపట్టారు. ఎద్దుల బండ క్వారీ అనుమతులను రద్దు చేయకపోతే గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతారని గ్రామస్తులు విచారణ అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో అధికారులు జిల్లా అధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైన్స్ జియాజ్ లిస్ట్ రాంప్రసాద్, వెదురుకుప్పం తహసిల్దారు బాబు, మైన్స్ సర్వేయర్‌అజిత, ఆర్ ఐ లావణ్య, వీఆర్వో అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్ల తనిఖీ



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హాస్టల్లోను మంగళవారం వైద్యాధికారి డాక్టర్ శిరీష సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ద్వారక నగర్‌లోని ప్రభుత్వ మహిళా కళాశాల హాస్టల్, బి.సి. బాలికల హాస్టల్, ప్రభుత్వ బాలుర హాస్టల్, బి.సి.-ఐడబ్ల్యుహెచ్‌సి బాలికల హాస్టల్‌లలోని వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భనలో భాగంగా, ఆమె విద్యార్థులకు ఆరోగ్య విద్యను బోధించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున, కాచి చల్లార్చిన నీటినే తాగడం ద్వారా టైఫాయిడ్, కామెర్లు, అతిసార వంటి వ్యాధులను నివారించవచ్చని ఆమె సూచించారు. అంతేకాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలసిన ఆవశ్యకతను కూడా ఆమె నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాసుదేవరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి నఫీసా, ఎఎన్‌ఎం కుమారి, ఆశా కార్యకర్త శోభా పాల్గొన్నారు.

## రెడ్డి వీధిలో గ్రామ సమైక్య సమావేశం నిర్వహించిన డాక్టర్ కుసుమ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి కోలోకేటడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చంద్రగిరి రెడ్డి వీధి లో వైద్యాధికారి కుసుమ ఆధ్వర్యం లో జరిగిన గ్రామ సమాఖ్య సమావేశము నందు జిల్లా వైద్య శాఖ డిప్యూటి డెమో కిరణ్ కుమార్ డెంగ్యూ మలేరియా వ్యాధులు లక్షణాలు దోమల నివారణ చర్యలు టీనేజ్ ప్రెగ్నెన్సి, బాల్య వివాహాలు తదితర విషయాల పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని,దోమకాటు వలన మలేరియా,డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. జ్వరము, తల నొప్పి, కండరాల నొప్పి, వాంతులు, కంటి లో నొప్పి మొదలైన లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం,కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలని తెలిపారు. అమ్మాయికి వివాహ వయస్సు 21 సంవత్సరాలు అని ఆలోపు వివాహం చేస్తే శారీరకంగా మానసికంగా ఎదుగుదల లేక పోవడం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని కనుక బాల్య వివాహాలు కూడ దని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్యామల హెల్త్ సూపర్ వైజర్, శమంతి ఎమ్మిల్ హెచ్పి, పావని, మంజుల ఆరోగ్య కార్యకర్తలు, శశి కళ ఆశ కార్యకర్త సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కొండాసురేఖ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు.



## రాజుపల్లిలో పొలం పిలుస్తుంది

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పెద్దపంజాణి మండలం రాజుపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీధర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పంటలు వేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. గ్రామ సమీపంలో వ్యవసాయ పంటలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ నగదు జమ కాని రైతులు ఈనెల 20వ తేదీ వరకు రైతసేవ కేంద్రాలను గ్రీవెన్స్ రిజిస్టర్ చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ హేమలత, సిరికల్చర్ ఏఎస్ఓ జీవీఎస్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, వీఆర్వో కృష్ణంరాజు, రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ చంద్ర నాయక్, రెడ్డమ్మ, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, మంజునాథ రెడ్డి, రాజేష్ రెడ్డి, రెడ్డప్ప, కృష్ణప్ప పాల్గొన్నారు.



## కార్లను ఢీకొట్టిన లారీ... ఏడు మంది స్వల్ప గాయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండల పరిధిలోని అయ్యప్ప రెడ్డిపాలెం జాతీయ రహదారి కూడలి సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు రెండు కార్లు దెబ్బతిన్నాయి. ఒడిస్సా నుంచి బెంగళూరుకు వెళ్తున్న లారీ మార్గమధ్యమైన అయ్యప్ప రెడ్డిపాలెం జాతీయ రహదారి కూడలి సమీపంలోకి వచ్చేసరికి ముందు వెళ్తున్న కారును ఢీకొనడంతో ఆ కారు ముందు వెళ్తున్న మరో కారును ఢీకొనగా ఆకారు అదుపుతప్పి ముందు వెళ్తున్న బస్సును ఢీకొనండి. ఈ ప్రమాదంలో ఏడుగురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వెటర్నరీలో జాతీయ సదస్సు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు రాష్ట్రీయ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల అధికారిణి డాక్టర్ డి.రాణి ప్రమీల ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్రీయ పశువ్యాధి నిర్ధారణ, డీబీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడుకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ కె.కుమనన్, హర్యాణాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ జిందాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. పశువులు, మనుషులకే వచ్చే ఆంత్రాక్స్ వ్యాధిని నిర్మూలించడంలో వచ్చే సవాళ్ల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విభాగం డైరెక్టర్ శ్రీలత, డైరెక్టర్ శోభామణి, చెంగల్రాయులు పాల్గొన్నారు.




## గణేష్ మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగకు శాంతిపురం మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాళ్ళబుదుగురు ఎస్సై నరేష్ తెలిపారు మండలమంతా మైకు ద్వారా దొండర వేపించామని ఆయన తెలిపారు.



## ప్రభుత్వ బాలికల వసతిగృహం విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు

### వసతి గృహలో బాలికలకు 150 దుప్పట్లు పంపిణీ

**వి.కోట మేజర్‌న్యూస్:** వి.కోట మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు పి.యం.ఆర్ ధీరజ్ పుట్టినరోజు వీకోట బాలికల వసతి గృహంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా బాలికలకు సందర్భంగా 150 మంది హాస్టల్ విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు చేసి వారికి పంచిపెట్టి వారితో కలిసి భోజనం చేసి అతని జన్మదిన వేడుకలు విద్యార్థినిల నడుమ జరుపుకున్నారు.తెలుగుదేశం పార్టీ మండల యువత అధ్యక్షుడు ధీరజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందని అలాగే విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన చేద్దాడు,వాదోడుగా ఉంటానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పిల్లలు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో నడవాలని నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి మీ పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కార్యక్రమంలో వి.కోట మండల తెదేపా అధ్యక్షుడు రంగనాథ్, సీనియర్ నాయకుడుసుబ్బన్న, సింగల్ విండో చైర్మన్రా యణస్వామి.మురుగేష్,లక్ష్మణ్.కోదండ చందు విశ్వేశ్వరయ్య. గౌస్ పీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల నడుమ చవితి వేడుకలు జరగాలి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** శాంతిభద్రతల నడుమ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వరరావు అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ మండలంలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా పొందుకోవాలన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించుకోవాలని నిమజ్జనం సమయంలో ముందస్తుగానే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకే నిమజ్జన కార్యక్రమాలు జరగాలని లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి దుశ్చర్యలకు పాల్పడకూడదన్నారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్సై నాగరాజు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను ఇప్పించండి - గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో పింఛన్లు వెరిఫికేషన్‌లో భాగంగా మండలంలో కొంతమందికి పింఛన్లు తొలగించారు. చాలామంది నిరుపేదలు ఉన్నారు. ఈ పింఛన్లను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన నిరుపేదకు అర్హులైన ప్రతి ఒక్కరకి పింఛను వచ్చేలా చూడాలని మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు తొట్టంబేడు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఎంపీడీవో సురేంద్రనాధ్ కి సూచించారు. తప్పు చేసిన వందమంది తప్పించుకున్న ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అన్న సత్యాన్ని గుర్తు చేస్తూ. అర్హత కలిగిన నిరుపేదలకు అన్యాయం జరగకూడదన్నారు. అనంతరం పింఛన్లు రద్దు అయ్యాయని మండల కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సమాధానం ఇస్తూ మీ వెంట నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, సినీనటి ఆమని,రమ్యశ్రీ, నటుడు ప్రియదర్శిలు వేర్వేరుగా స్వామి వారిని దర్శించు కుని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.







# ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తాం

**మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా** **షాపులలో తనిఖీలు చేసి, ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసిన కమిషనర్**





**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ కవర్ల అమ్మకంపై.. మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా కఠిన చర్యలు తీసుకున్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లపై నిషేధం అమలులో ఉందని, ఎవరైనా వాడితే చర్యలు తప్పవని కమిషనర్ షేక్. ఫజులుల్లా హెచ్చరించారు. నాయుడుపేట మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపారస్తులు సంపూర్ణ సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజుల్లుల్లా విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాయుడు పేట పట్టణంలోని ప్లాస్టిక్ విక్రయాలు చేసే దుకాణాలు, గోదాములపై మున్సిపల్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పలు దుకాణాలపై దాడులు చేసి ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వాడకాలను స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నారన్న సమాచారం అందుకున్న పలువురు దుకాణదారులు దుకాణాలకు తాళాలు వేసి వెళ్లారు. సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తామప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని, ముఖ్యంగా భూమి, నీరు, గాలి కలుషితమవుతున్నాయని అన్నారు. కావున, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేసి, బట్ట సంచులు, కాగిత సంచులు వంటి ప్రత్యా మ్నాయాలను ఉపయోగించాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ రహిత నాయుడుపేట కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి మున్సిపాలిటీ తరపున అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

**బిసిఎన్ చారిటబుల్ ట్రస్టు తరుపున ఫోటోగ్రాఫర్స్ కి ఇన్సూరెన్స్ పాలసీ చేస్తానని డాక్టర్ సునీల్ రాజ్ హామీ**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో కుప్పం ఫోటోగ్రఫి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫి డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సామగుట్టపల్లి రోడ్డులో ఉన్న ఎంఎం మహల్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, శ్వేత- దీప గ్యాస్ ఏజెన్సీస్ అజిత్ ఆనంద్, కె సి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మంజునాథ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ అంబ, రియల్ ఎస్టేట్, బిల్డర్ శేఖర్ తదితరులు విచ్చేశారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కెమెరా సృష్టికర్త లూయిస్ మాండ్ డాగురె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజు మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని అన్నారు. ఫోటోగ్రాఫర్స్ కు అండగా బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది అన్నారు. ఈ మధ్యకాలంలో నియోజకవర్గంలో ప్రోగ్రామ్స్ వెళ్లి వస్తుండగా కొంతమంది ఫోటోగ్రాఫర్స్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని..అలాంటి వారికి భరోసాగా బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఫోటోగ్రాఫర్స్ కి తమ తరపున ఇన్సూరెన్స్ పాలసీ చేపిస్తానని డాక్టర్ సునీల్ రాజ్ హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్స్ కష్టాన్ని, వారి బాధలను గుర్తించి వారి సంక్షేమం కోసంముందడుగు వేసి హెల్త్ ఇన్సూరెన్స్ చేస్తామని హామీ ఇచ్చిన డాక్టర్ సునీల్ రాజుకు జీవితాంతం రుణపడి ఉంటామని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం వెల్ఫేర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమాపతి నాయుడు, వైస్ ప్రెసిడెంట్ శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి శివా రాయల్, కోశాధికారి (మహేంద్ర)గురు, జాయింట్ సెక్రటరీ నవీన్,అసోసియేషన్ పెద్దలు లేపాక్షి, గౌస్, శంకర్, గుడిపల్లి సుబ్బు మరియు నూతన కమిటీ సభ్యులు శరవణ, యుగంధర్, మనోహర్, మగీ మహేంద్ర, సికిందర్, నాగేష్, జగదీష్, చలపతి,జగన్, దాము, గౌతమ్, సురేష్ , సురేంద్ర, శెట్టిపల్లి మురుగేష్ మరియు పెద్ద ఎత్తున ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత, ఆర్థిక స్వావలంబనను సాధించాలి..

- రాజ్యాధికారం వైపు అడుగులేయాలి...
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- జాతీయ బిసి సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్ కు సంఘీభావం
- టిడిపికి బీసీలే వెన్నుముక అన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు




**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ఐక్యత..ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేయగలమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. ఢిల్లీ, తెలంగాణ భవన్లో .. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్కు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు..సహచర ఎంపీలతో కలిసి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధిక శాతం బీసీలున్నారని గుర్తు చేశారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీల మధ్య లోపించిన అనైక్యత వల్లే ఇప్పటివరకు రాజ్యాధికారం వైపు అడుగులు వేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆర్థికంగా వెనుకబాటుకు గురవడం కూడా ప్రధాన కారణం అన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలలో నెలకొన్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకొని, ఐక్యతను, ఆర్థిక స్వావలంబనను సాధించడం పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా..బీసీ, ఎస్సీ, ఎస్టీలు.. రాజ్యాధికారం వైపు అడుగులేయగలరని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఇకపోతే బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరకు అన్ని సామాజిక వర్గాలను ఆదరించి.., సమన్యాయం చేశారని.., అదే తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)రాజ్య సభ్యులు బీదా మస్తాన్ రావు,రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెళ్లకూరు నందు చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ అధినేత చాగణం గౌరి శంకర్ ఆధ్వర్యంలో చర్మ, చిన్న పిల్లల వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.చర్మ వ్యాధి వైద్య నిపుణులు డా. చాగణం కావ్య, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డా.కీర్తి తేజ రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అనందంతో హర్షం వ్యక్తం చేశారు.

## డీఫార్మసీ ప్రవేశాల ధరఖాస్తులకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి డీఫార్మసీ కోర్సు ప్రవేశాల కొరకు ధరఖాస్తులను ఈనెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వై ధ్వారకనాథెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారంతో ముగిసిన దరఖాస్తుల గడువును విద్యార్థుల సౌకర్యార్థం సాంకేతిక విద్యాశాఖ 23వరకు పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం జమాత్ మసీద్ కమిటీ అధ్యక్షులు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం పంచాయతీలో ఉన్న ముస్లిం జమాత్ మసీద్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఖాన్ గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్‌ను కలిసి ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మసీదు సందర్శించి పలు సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి మీరు ఆ సమావేశానికి హాజరు కావాలని ముస్లిం సోదరులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు తమీజుద్దీన్. పర్వేజ్. నౌషాద్. ఉస్మాన్. దస్తగిర్. రజాక్. పాల్గొన్నారు.



# గ్రీన్ ప్యానెల్ ఉద్యోగులు క్రీడాకారులకు చేయూత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు కోచింగ్ జరుగుతున్నది. ఈ క్యాంపు నందు గ్రీన్ ప్యానెల్ కంపెనీ ఉద్యోగస్తులు హెచ్ఆర్ బాల సుధీర్, బాలాజీ క్యాంపుకు విచ్చేసి సీనియర్స్, మహిళలకు సబ్ జూనియర్స్ బాలికలకు క్రీడా దుస్తులు, ఎంపిక సమయంలో కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలను కల్పించారు, ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి క్రాంతి కుమార్ మహేష్ వారి ఇరువురిని సత్కరించారు, ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మా కంపెనీ నుంచి మా నుంచి క్రీడాకారులకు ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఉండాలని రేపు జరగబోయే బాల్ బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ చూపాలని క్రీడాకారులకు సూచించారు. మా నుంచి క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు మహిళలు క్రీడా విద్య ఉద్యోగ అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని క్రీడాకారులకు తెలుపుతూ మా ప్రోత్సాహం మీకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

# పుత్తూరులో పోలీసుల ఏరియా డామినేషన్ డే..

**కవాత్ తరహాలో పోలీసుల ర్యాలీ...**
**పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకై ఎల్లవేళలా కృషి**
**ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు చేపడతామన్న పుత్తూరు డిఎస్పి రవికుమార్**



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పుత్తూరు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావం కల్పించడం లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏరియా డామినేషన్ డే కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రారంభించి పట్టణం లోని పాత తిరుపతి రోడ్డు నుంచి ఆర్డియం గేటు మీదుగా నారాయణవనం బైపాస్ వరకు మరియు పురవీధులలో పోలీసులు కవాతుగా మోహరించారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాలు, అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, కాపు వీధి వంటి రద్దీ ప్రాంతాలలో వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తులపై పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ ఏరియా డామినేషన్ డే నిర్వహణ ద్వారా నేరస్తులకు భయం కలుగుతుంది. ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుంది. పట్టణంలో అక్రమాలు, గూండాగిరి, గంజాయి, మద్యం అక్రమరవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యం అని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ పై చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 6 మంది మందు బాబులను డ్రోన్ కెమెరాలు ద్వారా గుర్తించి వారిని అదుపులో తీసుకున్నమన్నారు. నిత్యం రాత్రి వేళలలో 10 గంటల సమయ నిర్ణీత కాలంలో పట్టణ వ్యాపారులు దుకాణాలను మూసివేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రెడ్డి శేఖర్, ఎస్సై ఓబయ్య, ఎస్సై పొన్నుస్వామి, భాస్కర్, సహా భారీగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీకి మద్దతుగా క్యాండిల్ ర్యాలీ




**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఓట్ల దొంగతనం పై రాహుల్ గాంధీకి మద్దతుగా మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రమేష్ బాబు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు దొంగ ఓట్లు ను సృష్టించే దొంగ చాటుగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వాన్ని గద్దె దించాలని మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అలాగే బెంగళూరులోనూ దొంగ ఓట్లను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ క్యాండిల్ ర్యాలీనీ పుల్లూరు క్రాస్ నుంచి మండల కార్యాలయం వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ రాజు, గోవర్ధన్, బండ్ల సుబ్బరాయలు, మోహన్ గోవింద కుప్పయ్య, జై చంద్ర వెంకటేష్ యుగంధర్ నాయుడు, నరసింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్** నాయుడుపేట పట్టణంలోని భరత్‌నగర్‌లోని రైల్వేట్రాక్ సమీపంలో షేక్ షబ్బీర్‌బాషా అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందారు. పట్టణంలోని భరత్‌నగర్‌లో నివాసం ఉంటున్న షబ్బీర్ ఈ నెల 14వ తేదీ నుంచి ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో మంగళవారం భరత్‌నగర్‌లోని రైల్వేట్రాక్ సమీపంలో మృతిచెంది మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.